# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 29-10-2025 | పేజీలు : 8




# బిల్లులు నెలలు దాటినా చెల్లించక..

- సాంకేతిక లోపాలతో నష్టాల ఊబిలో విజయ డైరీ రైతులు
- ఏళ్ళు గడుస్తున్నా మారని డైరీ తీరు
- అప్పుల పాలవుతున్న మహిళా రైతులు, యువ పాడి రైతులు

నెక్కొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):

పాడి రైతులు, వారి కుటుంబాలు అష్టకష్టాలు పడుతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా విజయ డైరీ తీరు మారకపోవడంతో, డైరీని నమ్ముకున్న వేలాది మంది మహిళా సంఘాలు, పాడి రైతులు, యువ రైతులు నష్టాల పాలవుతున్నారు.బిల్లు చెల్లింపులో తీవ్ర జాప్యం: అప్పుల ఊబిలో మహిళా సంఘాలు ముఖ్యంగా, ప్రతి 15 రోజులకు ఒకసారి రావాల్సిన పాల బిల్లులు నెలలు గడుస్తున్నా ఎప్పుడు పడతాయో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారు. బిల్లుల జాప్యం కారణంగా, మహిళా సంఘాలలో అప్పులు తీసుకుని పాడి పశువులను కొనుక్కున్నవారు తీవ్రంగా నష్టపోతున్నారుబీ చిట్టీలు కట్టడానికి, అధిక వడ్డీకి అప్పులు తీసుకురావాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.

మిగతా 4లో...



# కులవృత్తుల బలోపేతానికి కృషి

- చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు
- రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- గణపసముద్రంలో చేపల విత్తనాలు వదిలిన మంత్రి ఎమ్మెల్యే

గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28:

కుల వృత్తుల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.మంగళవారం గణపురం రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా గణపురం సంత ఆవరణలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన రెండు సంవత్సరాల్లో సుమారు 450 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకులహయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో%ఎ%విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

మిగతా 3లో...



# త్వరగా ఎన్ హెచ్163 బి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):

జనగామ దుద్దెడా మీదుగా వెళ్లే ఎన్ హెచ్ 163 బి కి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. భూసేకరణ మీద సంబంధిత అధికారులతో మంగళవారం మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు.

మిగతా 5లో...

# జిల్లాలో మైనింగ్ మరియు జియాలజీ శాఖ ఆధ్వర్యం లో డియస్ఆర్ సర్వే కమిటీ సమావేశం



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):**జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన మైనింగ్ అండ్ జియాలజీ శాఖ ఆధ్వర్యం లో డిస్ట్రిక్ట్ సర్వే రిపోర్ట్ సర్వే కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, మైనింగ్ అధికారి రవి శంకర్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమా, పర్యావరణ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగ మైనింగ్ ప్రాజెక్ట్ లను అనుమతి ఇవ్వాలన్న జిల్లా సర్వే నివేదిక తప్పనిసరి అని, జిల్లా పరిధిలో లభ్యమయ్యే సహజ వనరులు, ఇసుక, రాయి, బొగ్గు తదితర మైనింగ్ కార్యకలాపాలను పర్యావరణ పరిరక్షణ నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. డిఎస్ఆర్ నివేదిక సిద్ధీకరణలో ప్రతి మండల స్థాయిలో భూసర్వే, జియాలజికల్ సర్వే డేటా ఆధారంగా సమగ్రమైన సమాచారాన్ని చేర్చాలని సూచించారు.మానవ, పర్యావరణ సమతౌల్యం దృష్ట్యా మైనింగ్ కార్యకలాపాలు నియంత్రితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ మైనింగ్ జరగకుండా తహసీల్దార్, మైనింగ్ అధికారులు సమన్వయంతో క్రమానుగత పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఇసుక రీచ్‌ల గుర్తింపు, సర్వే, జి పి యస్ మ్యాపింగ్, పర్యావరణ అనుమతులు, రవాణా నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా డి యస్ ఆర్ లో పొందు పరచాలని సూచించారు. డి యస్ ఆర్ రిపోర్ట్ తుది రూపు దిద్దుకున్న తర్వాత జిల్లా పోర్టల్ లో 21 రోజులు పెట్టిన తరువాత దాన్ని రాష్ట్ర స్థాయి కమిటికి ఆమోదం కోసం పంప వలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ మీటింగ్ ఏడి సర్వే ల్యాండ్ అధికారి, టీజీఎండిసిపిఓ వర్ధన్ సిపిఓ ఇన్చార్జ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్లు చెరువు కట్టకు ఏర్పడిన గండిని పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి

**రాయపర్తి అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం



కేంద్రంలోని మంచినీళ్ల చెరువు కట్టకు గండిపడగా మంగళవారం అధికారులతో కలిసి చెరువు కట్ట గండిని ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా విస్తారమగ వర్షాలు కురుస్తున్న కారణంగా మంచినీళ్ళ చెరువుకు గండి పడింది, దీంతో సంబంధిత అధికారులతో,కలిసి చెరువు కట్టను పరిశీలించి వెనువెంటనే జెసిబి తో మొరం పోయించి తాత్వాలికంగా పనులు చేపట్టామని.అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరగా సమస్యను పరిష్కరించాలని సూచించారు.అనంతరం స్థానిక రైతుల సమస్యలు అడిగి తెలుసుకునీ,ఎవ్వరు ఆందోళన చెందవద్దని, ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలోఈఈ రమేష్ బాబు,ఇరిగేషన్ డియి కిరణ్ కుమార్,జే యీ బాల దాస్,ఏ యీ శంకర్, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డీ,మాజీ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు రవి నాయక్, మండల ముఖ్య నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి,ఇల్లందుల భగవాన్,ఎండీ ఉస్మాన్,చెవ్వ కాశినాధం, కసరబోయిన రాజు,ఎండి రియాజ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

**-చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:**
బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో పాల సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అంద చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎం పీ టీ సీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణమూర్తి అయ్య, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, బైరు యాకయ్య, పోలేపక బిక్షపతి, డికొండ దేవేందర్, గౌని అఖిల్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించిన బిఎల్ఓ సూపర్వైజర్లు

**ప్రజాజ్యోతికొత్తపల్లి గోరి అక్టోబర్ 28:**
భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకుకొత్తపల్లి గోరి మండలంలోని చెన్నాపూర్, చిన్నకోడెపాక, సుల్తాన్ పూర్,జగ్గయ్యపేట , విజయ్యపల్లి తదితర గ్రామాలలో బిఎల్ఓ యాప్ ద్వారా సమగ్ర ఓటు జాబితా సవరణ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ సూపర్వైజర్ లు పకిడే రాజయ్య, అలాగే నేత వెంకటేష్ లు మంగళవారం బిఎల్ఓ లకు సమగ్ర ఓటర్ జాబితా సవరణ పై పలుసూచనలు చేశారు. సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను బూత్ లెవెల్ అధికారులు పగడ్బందీగా ప్రక్షాళన చేయాలని సూచించారు. దీంతో అర్హులైన ఓటరు లు మాత్రమే సమగ్ర ఓటర్ జాబితాలో ఉంటారని, అనర్హులకు ఆస్కారం



ఉందదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు నెలలు దాటినా చెల్లించక

**-సాంకేతిక లోపాలతో నష్టాల ఊబిలో విజయ డైరీ రైతులు**

**-ఏళ్ళు గడుస్తున్నా మారని డైరీ తీరు**

**- నిర్వహణ: అప్పుల పాలవుతున్న మహిళా రైతులు, యువ పాడి రైతులు**





**నెక్కొండ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):**
పాడి రైతులు, వారి కుటుంబాలు అష్టకష్టాలు పడుతున్నాయి. ఏళ్లు గడుస్తున్నా విజయ డైరీ తీరు మారకపోవడంతో, డైరీని నమ్ముకున్న వేలాది మంది మహిళా సంఘాలు, పాడి రైతులు, యువ రైతులు నష్టాల పాలవుతున్నారు.బిల్లు చెల్లింపులో తీవ్ర జాప్యం: అప్పుల ఊబిలో మహిళా సంఘాలు ముఖ్యంగా, ప్రతి 15 రోజులకు ఒకసారి రావాల్సిన పాల బిల్లులు నెలలు గడుస్తున్నా ఎప్పుడు పడతాయో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారు. బిల్లుల జాప్యం కారణంగా, మహిళా సంఘాలలో అప్పులు తీసుకుని పాడి పశువులను కొనుక్కున్నవారు తీవ్రంగా నష్టపోతున్నారుబీ చిట్టిలు కట్టడానికి, అధిక వడ్డీకి అప్పులు తీసుకురావాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.సాంకేతికత వాడకంలో ఘోర వైఫల్యం: రైతులకు అన్యాయంపాల సేకరణ (డిస్పాచ్) విషయంలో ఆధునిక సాంకేతికత (టెక్నాలజీ)ని వాడుకోకపోవడం రైతుల పాలిట శాపంగా మారుతోంది. పాత విధానాలనే పాటిస్తూండటంతో, పారదర్శకత కొరవడింది. రైతుల దగ్గర నుంచి తీసుకువెళ్లే డైరీ ఎక్విప్‌మెంట్‌లో సాంకేతిక లోపాల కారణంగా, పాలు ఎంత వెళ్తున్నాయో, ఎంత లెక్కగడుతున్నారో అనే వివరాలు మెసేజ్ రూపంలో గానీ రైతులకు వెంటనే ప్రతిరోజు చేరడం లేదు.దీంతో, డైరీ నిర్వాహకులుతరచూ"పాలలో షార్టేజీలు" ఉన్నాయంటూ రైతులకు అసమర్థపు సమాధానాలు చెబుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.రైతుల ప్రధాన డిమాండ్: వెంటనే సాంకేతిక లోపాలను సవరించండి.పెరిగిన ఖర్చులు, పశుగ్రాసం కొరతతో పాటు ఆవు పాల ధర తగ్గింపు కూడా రైతులను నిరాశపరుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, ప్రభుత్వ ప్రోత్సాహం సంగతి అటుంచితే, పాల బిల్లులను సకాలంలో చెల్లించాలని, అలాగే సాంకేతిక లోపాలను యుద్ధప్రాతిపదికన సవరించి, డిస్పాచ్ వివరాలలో పారదర్శకత తీసుకురావాలని పాడి రైతులు, మహిళా సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, డైరీ నిర్వాహకులు తక్షణమే చొరవ తీసుకుని, పాడి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే, పాడి వ్యవస్థ మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని పాడి రైతులు చెబుతున్నారు.

# పశువుల్లో రోగనిరోధక శక్తి పెరగడానికి టీకాలు వేయించాలి

**రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**పశువుల ఆరోగ్యానికి ముఖ్య కారణం టీకాలు-ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 28:** పశువులకు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికిముఖ్యఅతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలిసి పాల్గొన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన అనంతరం మంత్రి మాట్లాడారు.పశువులకు టీకాలు వేయించటం ద్వారా పశువుల్లో రోగనిరోధకశక్తిపెరిగి,వ్యాధులప్రభావంతగ్గుతుందన్నారు.గాలికుంటు వంటి వ్యాధులు పశువుల పాలు, ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. ప్రతీ ఒక్క రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మంత్రి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... పశు సంపద తోడు ఉంటేనే వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మన ఇళ్లల్లో పశుసంపద ఉంటే ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులు పశువులకు సరైన పోషకాలు కలిగిన దాణా మరియు మేత అందిస్తే పాల దిగుబడి పెరగడంతో పాటు వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటాయన్నారు. ముఖ్యంగా చూడి పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించడం తప్పనిసరి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం

**– అధికారులు అలెర్ట్ గా ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**-రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ౦ తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవద్దని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్ తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు,ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు. తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న,కాటన్ ఏ మేరకు, ఏ ఏ పిపిసి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటి కప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటలో మెలకువలు తెలియ జేయాలని, పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ పి పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ ధాన్యం వచ్చే పి పి సి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలన్నారు.పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో ప్రణాళికలకు అనుకూలం గా పిపిసి సెంటర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్ , టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. డి సి ఎస్ ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 ద్వారా రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ మరియు స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారుల కు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్లు, మరియు మండల అగ్రికల్చర్ అధికారులు, ఎంపీడీవోల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్కెట్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి, డి యం అండ్ హెచ్ ఓ సాంబ శివరావు, తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడద తగ్గించే చర్యలు తీసుకోవాలని

**తహసిల్దార్ కు వినతి అందజేసిన నల్లబెల్లి గ్రామస్తులు**




**నల్లబెల్లి /అక్టోబర్( 28 ప్రజాజ్యోతి ):** నల్లబెల్లి మండల కేంద్రంలో పందుల బెడద రోజు రోజుకు తీవ్రమవుతుండడంతో గ్రామస్తులు సమస్యను నివారించాలంటూ మంగళవారం తహసిల్దార్ ముప్పు కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అణగారిన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షుడు పరికి కోర్నేలు. డాక్టర్ ప్రకాష్.లు మాట్లాడుతూ గ్రామాల్లో పందుల సంచారం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు ఇంటిపునాలల్లో, వీధుల్లో సంచరిస్తుండటంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అధికారులు నుండి స్పందన మాత్రమే కాక, ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# చేన్నారావుపేట మండలనూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన

**ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా మండల నాయకులు**



**చెన్నారావు పేట అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి):** చేన్నరావు పేట మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో వెంకటశివానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి మండల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ ,మండల అధ్యక్షులు మంద నరేష్ అధికార ప్రతినిధి భూక్యా రాజు మండల కమిటీ సభ్యులు శివ ,భాస్కర్ చందర్ కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ తనిఖీలు

**వరంగల్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ విస్తృత తనిఖీలు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ కంట్రోల్ టీమ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జాగిలాల సహాయంతో అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సతీశ్ సూచించారు. ఈ తనిఖీ ల్లో ఆర్. ఐ శివ కేశవులు, ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కులవృత్తుల బలోపేతానికి కృషి

- చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు
- రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- గణపసముద్రంలో చేపల విత్తనాలు వదిలిన మంత్రి ఎమ్మెల్యే



గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28:

కుల వృత్తుల బలోపేతానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం గణపురం రిజర్వాయర్ లో 14 లక్షల 50 వేల సైజు గలిగిన 21 లక్షల 21 వేల విలువైన చేప పిల్లలను నూరు శాతం సబ్సిడీపై భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యానారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్, మత్స్య సహకార సంఘాల చైర్మన్లు తదితరులతో కలిసి చెరువులో చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా గణపురం సంత ఆవరణలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన రెండు సంవత్సరాల్లో సుమారు 450 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకులహయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో%ఎ%విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముదిరాజ్ సామాజిక వర్గానికి మొట్టమొదటిసారి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి 80 వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. యువత మత్తు వదిలి గ్రౌండ్ బాట పట్టాలని జిల్లాలో క్రీడా మైదానాలు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గణపురం చెరువులో 770 మంది మత్స్యకారులు సభ్యులు ఉన్నారని తెలిపారు. గత సంవత్సరం 7.50 లక్షలు చేప పిల్లలు పోయాల్సి ఉండగా లక్ష మాత్రమే పోసారని అవినీతి జరిగిందని, తాను శాసన సభలో కూడా ప్రస్తావించానని విచారణ నిర్వహించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం 14.50.లక్షల చేప పిల్లలు పోసినట్లు తెలిపారు. 2000 మంది మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని కుటుంబాలకు ఫంక్షన్ హాలు నిర్మించాలని మంత్రిని కోరగా తక్షణమే 50 లక్ష లతో కళ్యాణ మండపం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్ గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 58,000 ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎ మత్స్య సహకార సంఘాల చైర్మన్లు రాజు, మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టప్ప, శ్రీదేవి, పిఏ సిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, జిల్లా మత్స్య శాఖ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కార్తీక దీపోత్సవం సందర్భంగా సామూహిక దీపోత్సవం

హనుమకొండ 28 అక్టోబర్(ప్రజాజ్యోతి):కార్తీక దీపోత్సవం సందర్భంగా మంగళవారం భద్రకాళి దేవాలయంలో భక్తులచే భక్తి పరవశంగా సామూహిక దీపోత్సవం నిర్వహించబడింది. భక్తులు దీపాలు వెలిగించి అమ్మవారిని స్వామివారిని పూజిస్తూ కార్తీకమాస ఆధ్యాత్మికతను ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవాలయ ధర్మకర్తలు శ్రీ తలుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయ పరిసరాలు దీపాలతో వెలిగిపోతూ భక్తి మయంగా మారాయి.



## ముత్తారం త్రికుంటేశ్వర ఆలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి: అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి): మండలంలోని ముత్తారం త్రికుంటేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట తో పాటు విష్ణుమూర్తి , నవగ్రహల , సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహల ప్రతిష్ట తో పాటు స్వామివారి కార్యక్రమాల వాల్ పోస్టర్ ఆలయ చైర్మన్ ,కమిటీ సభ్యులు, గ్రామస్తులతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం కాకతీయల కాలం నాటి ఆలయం అని ఆలయాన్ని మా గ్రామస్తులమంతా కలిసి అభివృద్ధి చేశామని , దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నామని అభివృద్ధిలో భాగంగా నవంబర్ 5 ,6 ,7 తేదీలలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట తో పాటు నూతన విగ్రహాలను ప్రతిష్ట చేస్తున్నామని, దాతలు అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





పరకాల, అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి):పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సందర్భంగా పరకాల డివిజన్ పోలీసు వారి ఆధ్వర్యంలో పరకాల డీపీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రక్తదానం చేయగా, పోలీస్ సిబ్బంది కూడా సేవాస్ఫూర్తితో ముందుకు వచ్చి దాదాపు 140 మంది రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పరకాల సీఐతో పాటు దామర, ఆత్మకూరు, శాయంపేట సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ 28 అక్టోబర్ (ప్రజాజ్యోతి):

వరి ధాన్యం కొనుగోల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరగా ఎన్ హెచ్163 బి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** జనగామ దుద్దెడా మీదుగా వెళ్లే ఎన్ హెచ్ 163 బి కి సంబందించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. భూసేకరణ మీద సంబంధిత అధికారులతో మంగళవారం మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులు సమన్వయము గా పని చేస్తూ ఎన్ హెచ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. సకాలంలో రోడ్ నిర్మాణాలు జరిగేలా అలాగే సంబంధిత వారికి నష్ట పరిహారం చెల్లించే విధంగా అధికారులు పని చేయాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్షలోమ్,ఆర్డీఓ గోపిరామ్, కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్, ఆర్ అండ్ బి రవీందర్ ఈ ఈ, డిఈ రాజరం, ఏ ఈ స్వప్న పాల్గొన్నారు.

# సాఫిగా రభి సాగు అవ్వాలి రైతులు ఇబ్బంది పడొద్దు

**అందుబాటులో సరిపడా యూరియా ఉండాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో రబి సాగు సాఫిగా అవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రబి సాగు నేపథ్యంలో యూరియా పంపిణి ప్రణాళిక మీద వ్యవసాయ అధికారులతో,ఫర్టిలైజర్ షాప్ యజమానుల, డీలర్ లతో మంగళ వారం కలెక్టర్ ముందస్తు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పండే పంటలు అయిన వరి (1,98,000 ఎకరాలు) మొక్కజొన్న (21,800 ఎకరాలు) పంటల ఆధారంగా ఈ యాసంగి సీజన్లో రైతులకు సమయానికి, సరైన పద్ధతిలో ఎరువులు అందాలన్నారు. గ్రామాలను సమీపంలోని ఎరువుల దుకాణాలకు ట్యాగ్ చేసి, నియంత్రిత పంపిణీ వ్యవస్థను అమలు చేయాలన్నారు.రైతు వారీగా యూరియా అమ్మకాలపై పరిమితులు విధించి, అధిక కొనుగోళ్లు నివారించాలన్నారు. రైతు రిజిస్టర్‌ను నిర్వహించి, ప్రతి రైతు తీసుకున్న ఎరువుల వివరాలను పర్యవేక్షించాలన్నారు. మండల, డివిజన్ వారీగా యూరియా కేటాయింపులు అవసరానుసారం నిర్ణయించాలన్నారు. ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు వారి పరిధిలో ఉన్న పంటల స్థితిగతుల ఆధారంగా ఇవ్వాలన్నారు. బేసల్ డోస్‌లో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త రేక్ పాయింట్ ఏర్పాటుపై చర్చిస్తూ జిల్లాకు కొత్త రేక్ పాయింట్‌గా నాగిరెడ్డిపల్లి కేటాయించడం జరిగిందని, వరంగల్ రేక్ పాయింట్ చింతపల్లికి మారిన కారణంగా ఈ మార్పు జరిగిందన్నారు. నాగిరెడ్డిపల్లి రేక్ పాయింట్‌లో త్వరితగతిన ఇండెంట్లు సమర్పించి ఎరువులను జనగామ జిల్లాకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా, రోడ్ మూవ్‌మెంట్ ద్వారా యూరియా సరఫరా చేసే అవకాశాన్ని కూడా పరిశీలించి, రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, అసిస్టెంట్ డైరెక్టర్, ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు, డీలర్స్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఎస్సైగా ఎంపికైన ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు

**- అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నెలవారి సమీక్షలో భాగంగా అత్యుత్తమ సేవలు కనబరిచిన ములుగు ఎస్సై ఎస్ హెచ్ఓ వెంకటేశ్వరరావు ఉత్తమ ఎస్ హెచ్ఓగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ నగదు రివార్డ్, ప్రశంసాపత్రం అందించి అభినందించారు.ఉత్తమ ఎస్సైగా ఎంపికైన ములుగు ఎస్సై వెంకటేశ్వర రావును అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ,ములుగు డిఎస్పీ రవీందర్,ములుగు సిఐ సురేష్,ఇతర అధికారులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# గణపురం మండల వాసికి వరంగల్ జిల్లా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడిగా నియామకం

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28:** గణపురం మండలం మేరపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల సంపత్ తెలంగాణ రాకముందు తెలంగాణ ఉద్యమంలో అప్పటి జిల్లా అధ్యక్షులు కోలా జనార్దన్ గారి వెంట తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేవారు తెలంగాణ వచ్చాక భూపాల్ పల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా కులానికి ఎంతో సేవ



చేశారు బీసీల ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. తెలంగాణా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజ్యాధికార పార్టీ పెట్టినదగ్గరనుండి పార్టీ కార్యక్రమలలో పాల్గొన్నారు ఇవన్నీ చూసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపత్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని వరంగల్ జిల్లా తెలంగాణా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఇది తెలిసిన పెండేల సంపత్ గ్రామస్తులు మండల ప్రజలు హర్షం వక్తంచేశారు.

# వసూల్ దందాలు

**- డబ్బుల కోసం ఎంతకైనా..తెగిస్తారు - చదువు అంతంతమాత్రమే**
**- అడిగినంత ఇవ్వకుంటే వార్త తో కల్లెం - ముట్ట చెపితే నీకు నాకు లేదు గొళ్ళెం**
**- బెదిరింపులతో బిజినెస్ గా మార్చుకుంటున్న నకిలీలు**



**గోవిందరావుపేట, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో కొంతమంది జర్నలిస్టు లమని పేరు చెప్పుకుంటూ వసూలు దందాలకు పాల్పడడం కలకలం రేపుతుంది.అడిగిన డబ్బులు ఇవ్వకుంటే ఎంతకైనా తెగిస్తున్నారు. వార్తలతో ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు రాస్తామంటూ కల్లెం వేస్తున్నారు.పట్టుమని పదవ తరగతి కూడా చదవని వారు జర్నలిస్టులమని కాలర్ ఎగిరేసుకుని ఏం పని పాట లేకుండా బెదిరింపులతో దందాలతో డబ్బులు వసూలు చేస్తూ తాగి తందనాలాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇస్తే ఏమీ లేదు ఇవ్వకుంటే వార్త ఏ పేపర్ లోనైనా ఒక్కసారి వేశామంటే ఆధారాలు ఉన్నా..మేము రాసిందే రైట్ అంటూ ఎటువంటి తప్పులు లేకున్నా...ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరిస్తున్నారని వ్యాపారస్తులు అంటున్నారు. నిరుద్యోగంతో ఏదో ఒక పని చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్న చిన్నాచితక వ్యాపారస్తులను సైతం విడిచి పెట్టడం లేదని ఆరోపిస్తున్నారు.ఇటువంటి ఇటువంటి వారిపై జిల్లా ఉన్నతాధికారులు పోలీసులు నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కోటగుళ్ళ లో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28:**



గణపురం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె తల్లి,దండ్రులు కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టతను వారికి వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# గవర్నర్‌ను కలిసిన ఈ.వి. శ్రీనివాస్ రావు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. జిష్ణు దేవ్ వర్మను మంగళవారం రాజ్ భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, సామాజిక కార్యకర్త సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా గవర్నర్ కు ఆయన మాతృమూర్తితో ఉన్న అరుదైన ఛాయాచిత్రాన్ని బహుకరించారు.



# మంత్రి శ్రీహరి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 28:
భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో మంగళవారం పశు వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనసాగతం పలికారు. రాష్ట్ర మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే గండ్ర, రాష్ట్ర ఫిషరీ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కార్యక్రమానికి వస్తుండగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మంత్రి శ్రీవారికి శాలువాతో ఘనంగా సన్మానించగా పలువురు కాంగ్రెస్ శ్రేణులు మంత్రికి ఎమ్మెల్యేకు కార్పొరేషన్ చైర్మన్ లకు పుష్పగుచ్చాలను అందజేశారు. మంత్రి శ్రీహరికి ఘన స్వాగతం పలికిన కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ జెడ్పిటిసిలు పత్తి ప్రభాకర్, పులి తిరుపతిరెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మోడెం ఉమేష్ గౌడ్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, లింగంపల్లి రామారావు, కట్ల మధుసూదన్ రెడ్డి, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,మాజీ ఎంపీపీ పున్నం రవి, మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, పొట్లెం శంకర్,గండి తిరుపతి గౌడ్ పలు గ్రామాల మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఉన్నారు.

## దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

కొడకండ్ల, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) : దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ హెల్త్ కార్డుల పంపిణీ కొరకు మండలంలోని మొండ్రాయి మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాల, పిహెచ్చి కొడకండ్లలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన

**పీఆర్టీయుటీఎస్ మండల నాయకులు.**

నల్లబెల్లి /అక్టోబర్ (28 ప్రజాజ్యోతి ):నల్లబెల్లి మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా శుభనివాస్ బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం పీఆర్టీయుటీఎస్ మండల నాయకులు వారిని మర్యాదపూర్వకంగా ఆయనను కలిసారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి, మండల అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయుటీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురం బద్రీనాథ్, లదే రవీందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కందకట్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నెలవారి నేర సమీక్ష నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ శబరీష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ శబరీష్నెలవారినేరసమీక్షాసమావేశాన్నినిర్వహించారు. మొదటగా జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ..విధి నిర్వహణలో నిబద్ధతను కలిగి ఉండాలని,పక్షపాతం లేకుండా సమానత్వం పాటించాలని,బాధితులను అందరినీ ఒకే విధంగా చూడాలని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరాతీసి,ప్రతి కేసులోను తప్పనిసరిగా సాక్షులకు,ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్,సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి,వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని,వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి,కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశించారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదు దారులకు న్యాయంజరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని,పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని,బాధితులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జిల్లాలో ఇసుక అక్రమరవాణాపై నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణచేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత ఆన్ లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్ లైన్ బెట్టింగ్ ను ప్రోత్సహిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత,ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్,సిఐ ములుగు దారం సురేష్,సిఐ వెంకటాపురం రమేష్,సిఐ పస్రా దయాకర్, ఎస్సై ములుగు వెంకటేశ్వర రావు,ఎస్సై వెంకటాపూర్ చల్ల రాజు,ఎస్సై పస్రా అచ్చ కమలాకర్,ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి,ఎస్సై ఏటూరు నాగారం రాజుకుమార్,ఎస్సై మంగపేట సురేష్,ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్సై వాజేడు సతీష్ ,ఎస్సై పేరూరు కృష్ణ ప్రసాద్,ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బీ ఎస్సై జగదీష్,ఐటీ కోర్ టీం,డిసిఆర్బీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో అక్కరాజుపల్లి గ్రామం లో కోతుల బీభత్సం

**-పెరుగుతున్న కోతుల బెడద-.ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు**

**-.అధికారులు చర్యలు తీసుకోవాలంటూ ఆవేదన**




**తరిగొప్పుల అక్టోబర్ 28 ప్రజాజ్యోతి :**
మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోతోంది. గుంపులుగా తిరుగుతున్న కోతులు గ్రామం లో ప్రజలకు తీవ్ర భయాందోళన కలిగిస్తున్నాయి. కోతుల సంఖ్య ఎక్కువవడంతో ప్రజలు ఇళ్ల తలుపులు మూసేసుకొని ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి తలుపులు తెరిచి ఉంటే చాలు కోతులు లోనికి చొరబడి నిత్యవసర సరుకులు, పప్పులు, కూరగాయలు దోచుకెళ్లడమే కాకుండా పిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. ప్రజలు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం, వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలం లో పరిస్థితి మరింత విషమంగా మారింది. కోతులు వృద్ధులు, చిన్నారులపై దాడులు చేసి పలువురిని గాయపరుస్తుండగా, ఇళ్ల ముందు కూర్చోవడం, రోడ్డుపై నడవడం కూడా భయంగా మారింది. రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మొక్కజొన్న, పత్తి, సజ్జలు, పండ్ల చెట్లు వంటి పంటలను కోతులు నాశనం చేయడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి శ్రమించి పండించిన పంటలు క్షణాల్లో మట్టిపాలవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు పొలాల్లో పహారా కాస్తూ, రాత్రివేళల్లో అగ్ని వెలుగులలో బాంబులు పేల్చి కోతులను తరిమేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం లేకపోతోందని రైతులు చెబుతున్నారు. మేము కష్టపడి వేసిన పంట కోతుల పాలవుతోంది. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి, అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలీసు స్టేషన్‌పై విద్యార్థులకు అవగాహన

## పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

నెక్కొండ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా, స్థానిక పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యోదయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్రను, పోలీస్ వ్యవస్థ పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా, పోలీస్ స్టేషన్ యొక్క వివిధ విభాగాలను విద్యార్థులకు వివరంగా చూపించారు. ప్రజలు తమ ఫిర్యాదులు ఎక్కడ సమర్పించాలి, పోలీస్ స్టేషన్లో అధికారి గది, రైటర్స్ రూమ్, ఉప తనిఖీ అధికారి (ఎస్సై) గది వంటివి ఏ విధంగా ఉంటాయో తెలియజేశారు. పోలీస్ స్టేషన్ యొక్క దైనందిన విధులు, ప్రజలకు సేవ అందించడంలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా, అత్యవసర పరిస్థితుల్లో 'డైల్ 100' సేవ ఏ విధంగా పనిచేస్తుంది, ఫోన్ చేయగానే పోలీసులు ఎలా స్పందిస్తారనే విషయాన్ని ప్రదర్శించి చూపించారు. అంతేకాకుండా, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలు (సైబర్ క్రైమ్స్) గురించి, వాటిని ఎలా నివేదించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళల




భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేసే 'షీ టీమ్స్' యొక్క పనితీరు, వారు మహిళలకు, బాలికలకు ఎలా రక్షణ కల్పిస్తున్నారో వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై మంచి దృక్పథాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పోలీస్ వ్యవస్థ పట్ల ఉన్న సందేహాలు తొలగిపోయాయని, శాంతిభద్రతల ప్రాముఖ్యతను తెలుసుకున్నారని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మరియు కమిషనర్ హరీష్ లతో సమావేశం అయిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 28: హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్, ఇతర అధికారులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతి ప్రాచీనమైన, ప్రముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ఆవరణలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆలయ అర్చకుల నియామకానికి సంబంధించిన ఫైల్ పెండింగ్ లో ఉందని వెంటనే అర్చకుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఆలయ సందర్శనకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అలాగే మరో ప్రాచీన ఆలయం అయిన జీడికల్ రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సైతం 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే నెల 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన 1.03 కోట్ల పనుల ప్రతిపాదనల ఫైల్ పరిపాలన అనుమతి కోసం పెండింగ్ లో ఉందని వెంటనే 1.03 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు ఇవ్వాలని కోరారు. ఆలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు తిరుమలనాథ స్వామి ఆలయానికి సంబందించిన 1.09 ఎకరాల దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీకి లీజుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీకి లీజు ఇవ్వడం ద్వారా ఆలయ భూమిని రక్షించడంతో పాటు ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడికల్ - రామచంద్ర స్వామి ఆలయం, చిల్పూర్ - బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ - తిరుమలనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట - కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల - లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, జఫర్ గడ్ - లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం, ఆక్రమణలకు గురి కాకుండా సర్వే చేసి హద్దులు నాటడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

రాయపర్తి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోపాల సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి న ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో



ఎంపీటీసీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణమూర్తి అయ్యగారు, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, భైరు యాకయ్య, పోలేపక బిక్షపతి, డికొండ దేవేందర్, గౌని అఖిల్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలి

## విజయ డైరీ ద్వారా సబ్సిడీ గేదెలను దాన అందించాలి

### శ్రీ కృష్ణ పాలకేంద్రం ఆధ్వర్యంలోమంత్రి వాకిటి శ్రీహరికి వినతి

గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28 :గణపురం మండల కేంద్రంలోని శ్రీకృష్ణ పాలకేంద్రం అధ్యక్షులు మామిండ్ల రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన పాడి పరిశ్రమ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. మండల పరిధి రైతులకు 80 శాతం సబ్సిడీ ద్వారా పాడి గేదలు, ఆవులను



అందించడంతోపాటు దాన బస్తాలను సబ్సిడీ ద్వారా సరఫరా చేయాలని వినతిలో పేర్కొన్నారు. తెలంగాణ విజయ డైరీ ద్వారా ఈ అవకాశాన్ని రైతులకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా శ్రీకృష్ణ పాలకేంద్రం పాలకమండలి పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) : ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఓపెన్ హౌస్ వీక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్, సిఐ సత్యనారాయణ, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి):** ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ (డైరీ ) సభ్యుల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పరకాల మహిళా డైరీ గురించి పూర్తిగా అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని అన్నారు. చట్ట ప్రకారం, ప్రభుత్వానిబంధనల ప్రకారం డైరీ ని ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ సంస్థల నుండి సబ్సిడీ నిధులు రావాలంటే మన సభ్యత్వం వాటాదనం మూలధనం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన సొసైటీకి దామెర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామన్నారు. మెజార్టీ కుటుంబాలను మన డైరీ సొసైటీలో చేర్పించుకోవాలని, మొదట పరకాల, నడికూడ మండల కేంద్రాలలో పాలసేకరణ జరుగుతుందని, సొసైటీ మెంబర్లకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. గేదెల పెంపకం, పాల సేకరణ, దాన, పశు గ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. కావున అందరూ డైరీ సొసైటీలో భాగస్వాములై, సొసైటీ పరిధిలో ఎక్కువ మహిళలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఎ అధికారులు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి):** మంగళవారం నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో పౌర సరఫరాల సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ.2369ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.

# రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు




**గోదావరిఖని , అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మంగళవారం గోదావరిఖని లయన్స్ క్లబ్ భవన్ లో షుగర్,రక్త పరీక్షలు నిర్వహించారు.అనంతరం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి బాధితులను తరలించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్ హాజరై మాట్లాడుతూ 5దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని,నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వారంలో రెండు రోజులు లయన్స్ భవన్లో ఉచిత కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని,సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని రేకుర్తికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించిన తర్వాత రెండు రోజులకు తిరిగి గోదావరిఖనికి తీసుకువస్తామని చెప్పారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప,ఉపాధ్యక్షులుపోకల ఆంజనేయులు,సెక్రటరీ ముదతనపల్లి సారయ్య,ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతో పాటు సీనియర్ లయన్స్‌క్లబ్ సభ్యులు బంకరామస్వామి, తిలక్‌చక్రవర్తి, ఆకుతోటరంగమ్మ,సత్యనారాయణ పాల్గొన్నారు.

# రైతును రాజు చేసిన కాంగ్రెస్

## - దళారి వ్యవస్థకు చెక్- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజులిలి

**రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత అని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళారి వ్యవస్థ రూపుమాపబడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సీసీఐ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలం గొల్లపల్లిలోని పరమేశ్వర ఆగ్రోస్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు



కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ వేణు, డీఎంవో ప్రవీణ్ రెడ్డి లతో కలిసి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత తమదేనని చెప్పారు. 8 తేమ శాతంతో పత్తికి రూ.8,110 మద్దతు ధర ప్రకటించడం రైతులకు లాభదాయకమని తెలిపారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రావడంతో రైతులు నేరుగా మద్దతు ధరకు పత్తి విక్రయించుకునే అవకాశం కలిగిందని వివరించారు. దళారుల ప్రమేయం లేకుండా రైతు నేరుగా ప్రభుత్వ నిర్ణీత ధరకు అమ్ముకునే సదుపాయం కల్పించిందని తెలిపారు. కౌలు రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముస్కాల వాసంతి, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎంపీడీవో గంగాల లలిత, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు కటకం రవీందర్, ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య, జిన్నింగ్ మిల్ల యజమాని కృష్ణ అగర్వాల్, ఏఎంసీ కార్యదర్శి సురేందర్, ఆర్ఐస్రవంతి, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం కృష్ణ, ఆరెల్లి శ్రీనివాస్, రొంపికుంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిన్నింగ్ మిల్ల యజమాని కృష్ణ అగర్వాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు సహా పలు అధికారులను, రైతు నాయకులను ఘనంగా సన్మానించారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల,అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం రోజున కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు మరియు ప్లాస్టిక్ ఏజెన్సీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలి ,లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది.అలాగే ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్-డబ్ల్యుఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ తనిఖీలు సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

